నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
11 ఏప్రిల్
2025
పేజీలు 8

# గుంటూరు పల్నాడు





# నోరూరిస్తాయి..! ఆరోగ్యాన్ని హరిస్తాయి..!!

**నిగ నిగలాడే యాపిల్.. మెరిసిపోయే మామిడి పండు.. ఎర్రగా కనిపించే పుచ్చపండు.. నోరూరిస్తాయి.. వెంటనే తినాలనిపిస్తాయి. కానీ జరభద్రం.. వాటి పక్కన రోగాలు పొంచి ఉన్నాయి.. రంగు.. రుచి.. వాటిలో పోషకాల విషయం తర్వాత.. వివిధ రకాల పండ్లను విషపూరిత.. నిషేధిత రసాయనాలతో కృత్రిమంగా అందిస్తుండడంతో ఆరోగ్యాన్ని ఇవ్వాల్సిన పండు అనారోగ్యాన్ని పంచిపెడుతున్నాయి. రోజుకో పండు తింటే ఆరోగ్యమని డాక్టర్లు చెబుతుంటే.. వాటిని పండించేందుకు చేస్తున్న కల్తీ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తోంది..**

- సత్తెనపల్లి, మేజర్ న్యూస్

పండ్లంటే ఎవరికి ఇష్టం ఉండదు! అందులోనూ మామిడి, అరటి, యాపిల్ అంటే నోరూరనివారు ఎవరుంటారు? కాని ఆ పండ్లని మగ్గపెట్టేందుకు వాడే విషపదార్థాల గురించి వింటుంటేనే భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా కార్బైడ్‌తో పండించిన పండ్లనిముట్టుకోవాలంటేనే దడ పుడుతోంది. మార్కెట్‌లో లభిస్తున్న వివిధ రకాల పండ్లలో కొన్నిరకాలరసాయనాలను వినియోగించడం ద్వారా వాటిని పక్వానికి తీసుకువస్తున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్లఆరోగ్యసమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేసవి సీజన్‌లో ప్రతి ఒక్కరూ తినేందుకు ఆసక్తి చూపించే మామిడి, యాపిల్, అరటిపండ్లు, ద్రాక్ష పండ్లలో కూడా అటువంటి రసాయనాలను వినియోగిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం

మిగతా 3వ పేజీలో

- పండ్లలో రంగుల విషం
- నిషేధిత కార్బైడ్ వినియోగం నేరం
- మాగించే విధానం శాస్త్రీయ పద్ధతి లోపం
- ఆహార భద్రతా చట్టానికి పాతర

# 14న ముఖ్యమంత్రి పొన్నెకల్లు రాక

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొననున్న సీఎం**
**ఏర్పాట్లు పరిశీలించిన తాడికొండ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ కలెక్టర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో ఏప్రిల్ 14వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొననున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. సభా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించి ఆర్‌అండ్బి అధికారులకు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ సూచనలు అందించారు. గ్రామంలో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించి అక్కడ చేపట్టవలసిన పనుల పై సూచనలు అందించారు. అనంతరం పొన్నెకల్లు గ్రామ పంచాయతీ ప్రాంగణంలో అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహణకు సంబంధించి అధికారులు చేపట్టవలసిన పనులపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సివిల్ పనులన్నీ కూడా ఆర్‌అండ్బి



మరియు పంచాయతీ రాజ్ అధికారులు రేపటి లోపు పూర్తి చేయాలన్నారు. చక్కటి శానిటేషన్ పనులను డిపిఓ చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్, బ్యారీకేడ్ పనులను సజావుగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అతిథిదులకు, స్థానిక ప్రజలకు స్నాక్స్, మంచి నీరు వంటివి అందించేందుకు తగు చర్యలు చేపట్టాలని డిఎస్ఓ కు సూచించారు. కార్యక్రమం ప్రారంభం నుండి పూర్తి

మిగతా 3వ పేజీలో



## ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏపీ)ను
# సమర్ధవంతంగా తీర్చిదిద్దుతాం

- విపత్తుల సమయంలో కీలకపాత్ర పోషించాలి
- జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి
- ఏపీఎస్ఏసీపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ) ను సమర్థంగా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీఎస్ఏసీ విభాగం అధికారులతో

మిగతా 3వ పేజీలో

## మాజీ పల్నాడు కలెక్టర్ లోతేటి విషయంలో కేంద్రంపై క్యాట్ ఆగ్రహం



**నరసరావుపేట మేజర్ న్యూస్:** ఐఏఎస్ అధికారి శివశంకర్ ను ఏపీకి కేటాయించాలన్న ఆదేశాలు అమలు చేయకపోవడంపై నోటీసులు. హైదరాబాద్ నివాసం ఆధారంగా ఐఏఎస్ అధికారి లోతేటి శివ శంకర్ను ఏపీ ఇన్సైడ్ క్యాడర్కు కేటాయించాలంటూ ఫిబ్రవరి 28న ఇచ్చిన ఆదేశాలను కేంద్రం అమలు చేయకపోవడంపై కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్) ఆగ్రహం వ్యక్తం చేసింది. జూన్ 5లోగా ఉత్తర్వులు అమలు చేయాలని లేని పక్షంలో కోర్టు ధిక్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఏపీకి కేటాయించాలంటూ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవ డంపై శివశంకర్ క్యాట్లో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై క్యాట్ జ్యుడిషియల్ సభ్యురాలు డాక్టర్ లతా బస్వరాజ్ పట్నే, పరిపాలనా సభ్యురాలు వరుణ్ సింధు కుల్ కౌముదిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. క్యాట్ ఆదేశాల అమలుకు 12 వారాల గడువు కావాలని కేంద్రం తరపు న్యాయవాది గడువు కోరగా క్యాట్ నిరాకరించింది. జూన్ 5లోగా ఉత్త ర్వులను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది.

## స్టేట్‌లోనే మొదటి ప్లేస్‌లో వినుకొండ నిలబెట్టిన మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్



**వినుకొండ మేనేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల మొత్తంలో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో వినుకొండ పురపాలక సంఘం స్టేట్ మొత్తంలో మొదటి స్థానంలో 94.7 తో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా ఎంఏ యు డి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సురేష్ కుమార్ మరియు సిడిఎంఏ కమిషనర్ సంపత్ కుమార్ చేతుల మీదుగా సత్కారం మరియు క్యాష్ ప్రైజ్ పొందిన వినుకొండ పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కి విజయవాడలో ఈరోజు జరిగిన వన్డే వర్క్ షాప్ లో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమనాన్ని తొలుత మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ అరుణ్ కుమార్



**నరసరావుపేట మేజర్ న్యూస్:** బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారుల నుండి వివరాలు సేకరించారు. ఈనెల 17వ తారీఖున నిర్వహించనున్న రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రథాన్ని పరిశీలించారు. ఎంతమంది భక్తులు వస్తారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్ మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్, మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.

## నిఘానీడలో పేరేచర్ల జంక్షన్

### అవుట్ పోస్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన పేరేచర్ల జంక్షన్లో గురువారం గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ చేతులు మీదుగా సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ ఔట్ పోస్టులు ప్రత్యేకించి సిబ్బందిని ఏర్పాటు చేశారు. గుంటూరు కర్నూలు హైదరాబాదు ప్రధాన రోడ్ల జంక్షన్ కావడంతోటి అనుమానితులు వాహన కదిలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరమైనటువంటి సిసి కెమెరా వ్యవస్థను పటిష్ట భద్రతగా ఏర్పాటు చేశారు. ప్రజలకు నిత్యం పోలీస్ సేవలు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు సిఐ షేక్ నాగూర్ మీరా సాహెబ్, ఎస్సై ఖాజీ బాబు. సుబ్బారావు. సిబ్బంది. నాగేశ్వరావు. మస్తాన్. కరిముల్లా. పలువురు పాల్గొన్నారు.

# మాతృభాష సంస్కృతి పరిరక్షణకు మూలాధారం

- ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్
- కెఎల్ యు లో ఘనంగా ప్రారంభమైన తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు





**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఏ ప్రాంత సంస్కృతి పరిరక్షింపబడాలన్నా ఆ ప్రాంత భాష ముందుగా రక్షింపబడాలని, మాతృభాషలు మృతభాషలు కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని మాజీ శాసన సభాపతి, తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం కె.ఎల్. విశ్వవిద్యాలయం బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ప్రక్రియలు, వాదాలు-సమాలోచన అనే అంశంపై ప్రారంభమైన రెండురోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సమాజ హితమే సాహిత్య పరమావధి అన్నారు. సరళీకృత ఆర్థిక సంస్కరణల మాదిరిగానే మాతృ భాష కూడా సరళీకృత పదాలతో అందరికీ అర్ధమయ్యే పదాలతో, భావజాలంతో కూడిన కవిత్వం వస్తే భాష పదికాలాల పాటు బ్రతుకుతుందన్నారు. విశిష్ఠ అతిధిగా హాజరైన రాష్ట్ర రహదారుల భద్రతా విభాగం డి.ఐ.జి. సి.హెచ్.విజయారావు మాట్లాడుతూ మాతృభాషలో సివిల్ సర్వీసెస్ వ్రాసి లక్ష్యాన్ని సాధించటం సులువౌతుందన్నారు. భాషతో పాటు భావం కూడా కొత్తదైతే మరింత శ్రమ చేయవలసి వస్తుందన్నారు. తెలుగు ఆప్షనల్ గా తీసుకుంటే కేవలం భావం మాత్రమే కొత్తది కనుక లక్ష్య సాధన సులభమౌతుందన్నారు. సివిల్స్ లో విజయాన్ని సాధించటానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహద పడతాయన్నారు. యూనివర్సిటి ప్రచురించిన 11 సంవత్సరాల యు.పిఎస్.సి.పాత ప్రశ్నా పత్రాలు-సమాధానాలు, విశ్లేషణతో కూడిన గ్రంథాన్ని ఈ సందర్భంగా వారు ఆవిష్కరించి ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. మరో ముఖ్య అతిధిగా హాజరైన వాణిజ్య పన్నుల విభాగం అసిస్టెంట్ కమీషనర్ డి.రాంబాబు మాట్లాడుతూ తాను తెలుగు ప్రధాన ఆప్షనల్ గా తీసుకునే పోటీ పరీక్షలో ఈ స్థాయికి చేరానన్నారు. తెలుగు ప్రధాన అంశంగా తీసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులెవరికైనా ఉచితంగా మార్గ నిర్దేశం చేయటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఆంధ్ర లయోలా విశ్రాంత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గుమ్మా సాంబశివ రావు మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో సుమారు 40 కి పైగా ప్రక్రియలు, 20కు పైగా వివిధ వాదాలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలను ఈ వివిధ ప్రక్రియలలో తమ రచనల ద్వారా చైతన్య పరుస్తున్నారన్నారు. వివిధ రకాల వాదాలు భాషా పరిరక్షణకు, జ్ఞానాభివృద్ధికి ఎలా దోహదం చేస్తాయో చిల్లర భవానీ దేవి, హైమవతి, ఆచార్య కొలకలూరి ఇనాక మొదలైన వారి రచనలను ఉదహరిస్తూ ప్రసంగించారు. ప్రముఖ రచయిత్రి నైనాల వాణిశ్రీ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవిత్వం వివిధ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళడంలో ఎంతగానో దోహదపడిందన్నారు. ప్రజాకవి తిలక్, శ్రీరంగం నారాయణబాబు, శేషేంద్ర శర్మ, వెంకటచలం వంటి అనేకమంది ఆధునిక తెలుగు కవులు తమ కవిత్వంతో ప్రజలలో చైతన్యాన్ని, ఉత్సాహాన్ని కలిగించారన్నారు. మొదటి రోజు సదస్సులో ఆంధ్రా , తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యక్షంగా 30మంది, ఆన్ లైన్లో 30మంది ఆచార్యులు, పరిశోధనా విద్యార్థులు వివిధ ప్రక్రియలు, వాదాలు పై తమ పరిశోధనా పత్రాలు సమర్పించారు. బి.ఏ.(ఐ.ఏ.ఎస్.) విభాగ అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించి సదస్సు లక్ష్యాలను, నేపధ్యాన్ని వివరించగా సహాయ ఆచార్యులు డాక్టర్ అద్దంకి ప్రజాపతి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, బి.ఏ (ఐ.ఏ.ఎస్.) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య, ఉప విభాగాధిపతి డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అద్దంకి ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం





**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా మేడి కొండూరు మండలం పాలడుగు గ్రామంలో “గావ్ చలో” అభియాన్ (పల్లెకు పోదాం చలో) బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ముందుగా మేడికొండూరు మండల మాజీ అధ్యక్షులు ఆమతి వెంకటరమణ నివాసానికి విచ్చేసి స్థానిక నాయకులతో మాట్లాడి అనంతరం దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఎస్టీ కాలనిలో దేవాలయ సందర్శన మహిళలతో మాట్లాడారు స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆరోగ్య కేంద్రం సందర్శన గ్రామ సచివాలయం పరిశీలించి పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశం చివరగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి స్థానికులతో సమావేశమయ్యారు. పల్లెకు పోదాం చలో కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు.పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశంలో పాల్గొన్నారు. ఈసమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి పోలింగ్ బూతు కమిటీ సమావేశంలో పాల్గొని రాబోయే రోజుల్లో మనం ఏవిధమైన కార్యక్రమాలు చేయాలి మన బూతులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గాని మన బూతులో జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు గురించి గాని మనం నిరంతరం చర్చించుకుని అవి ఎంతవరకు ప్రజలకు చేరువవుతున్నాయో గుర్తించి మనం ప్రజలకి అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో ప్రధానమంత్రి మన్ కి బాత్ మనసులోని మాట ప్రతి చివరి వారం దూరదర్శన్‌లో వస్తుంది దానిని బూత్ కమిటీ అధ్యక్షులు మన ఓటర్ల తోటి వీక్షించాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య భారతి కేంద్రంను పరిశీలించి అనంతరం గ్రామ సచివాలయం సందర్శించిన దగ్గుబాటి పురందేశ్వరి గారు. వెల్నెస్ సెంటర్లో పనిచేస్తున్న ఆశా వర్కర్ల తో మాట్లాడుతూ ప్రజలు ఏవిధమైన వ్యాధులకు సంబంధించి మందులు పంపిణీ చేస్తున్నారు అలాగే మీ డ్యూటీస్ ఏవిధంగా ఉన్నాయి జీతాలు సరైన సమయానికి వస్తున్నాయా అనే విషయాలపై వారు వారితో మాట్లాడారు. పల్లెకు పోదాం చలో కార్యక్రమంలో భాగంగా పాలడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతు ప్రజా ప్రతినిధులు మాట్లాడుకోవడానికి పార్లమెంటు ను ఒక దేవాలయంలాగా కొలుస్తామని అలాగే స్థానిక ప్రజలు కూడా అనేక అంశాలతో ప్రజలందరూ కూర్చొని మాట్లాడు కోవడానికి చక్కని వేదికే రచ్చబండ కార్యక్రమం అన్నారు. ఈరచ్చబండ కార్యక్రమంలో మనందరికీ అనేకమైన విషయాలు చర్చించుకునే అవకాశం తద్వారా ఆ అవకాశాలను ఏవిధంగా అయితే అందిపుచ్చుకునే మార్గాలను అన్వేషిస్తూ పని చేసుకుంటూ వెళ్లడమే ప్రధానమని అన్నారు. కేంద్ర ప్రభుత్వము రైతుల కోసం అనేకమైన పథకాలను రూపొందించిందని అన్నారు. వాటిని రైతులు ఎప్పటికప్పుడు తెలుసు కోవాలన్నారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బాషా, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, మాజీ మండల అధ్యక్షులు ఆమతి వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, జిల్లా ఇన్చార్జి రామకృష్ణారెడ్డి, బొడ్డు నరసింహారావు, పసుపులేటి సాయిరాం, మహా లక్ష్మయ్య, శివ పార్వతి యద్దనపూడి సురేష్, గుడిపూడి బాలు, చల్లా వెంకట్రావు, పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కన్వీనర్స్ పాలపాటి రవికుమార్, చరకా కుమార్ గౌడ్, యడ్లపాటి స్వరూపరాణి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

**సచివాలయంలో. మోదీ ఫొటో లేకపోవడంతో పురందేశ్వరి ఆగ్రహం**

మేడికొండూరు మండలం పాలడుగు సచివాలయంలో ప్రధానమంత్రి మోదీ చిత్రపటం లేకపోవడంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు. దగ్గుపాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వం పథకాలు అందరికీ అందుతున్నాయని విషయం సచివాలయ సిబ్బందికి వివరించారు సచివాలయంలో మోదీ ఫోటోను తప్పనిసరిగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

# అభివృద్ధిలో గుంటూరు తూర్పు రోల్ మోడల్

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నియోజకవర్గంలోని సంగడిగుంట ప్రాంతంలోని లాంచెస్టర్ రోడ్డులోని కబాడీ గూడెం మూడో లైను, వినాయక నగర్ లో మెయిన్ రోడ్డు, బావాజీ నగర్ మూడో లైన్లలోని సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.3.20 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంగడిగుంట ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ వైసీపీ అవినీతిని ప్రశ్నించారనే కక్షతో సంగడిగుంటను అభివృద్ధికి దూరం చేశారని మండిపడ్డారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఐదేళ్లుగా కనీస మౌలిక వసతులు లేక ఎంత వేదనకు గురయ్యారో తనకు తెలుసునని



చెప్పారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, వేగవంతంగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నల్లచెరువు వాకింగ్ ట్రాక్ పై గత ఐదేళ్లలో కనీసం తట్ట మట్టి కూడా

- **రూ.3.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన**
- **గత పాలనలో సంగడిగుంటపై తీవ్ర నిర్లక్ష్యం**
- **ఆరు నెలల్లోనే రూపురేఖలు మారుస్తున్నాం**

వేయలేదని, తాము ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. చెరువులో నీరు తగ్గిన వెంటనే వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కూటమి నేతలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పేదలకు మంచి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేయర్ సజీల, సూర్య శ్రీనివాస్, ఈర్ల గురవయ్య, వెంకటేశ్వరావు, జగన్, పూర్ణ, ఆచారి, కొండలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోరూరిస్తాయి..! ఆరోగ్యాన్ని హరిస్థాయి.!!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రాంతాలకు రకరకాల పండ్లు, ఎక్కువగా దిగుమతి అవుతాయి. పండ్లను మగ్గించే విధానంలో ఉన్న కోర్టు నిబంధనలను కూడా చాలామంది పండ్ల వ్యాపారులు ఖాతరు చేయడం లేదు. హైకోర్టు హెచ్చరించినా పండ్ల వ్యాపారులు ఇవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.. లాభార్జనే తప్ప ప్రజల ప్రాణాలకు ముప్పని తెలిసినా వారికి పట్టడం లేదు. పండ్లను గోదాముల్లో నిల్వ ఉంచేందుకు పంటలపై వాడే శిలీంధ్ర నాశకాల (ఫంగిసైడ్స్)ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. కాల్షియం కార్బైడ్‌తో మామిడి కాయలు, నిషేధిత రసాయనాలతో సపోటా, అరటి, కర్బూజాలను మగ్గిస్తున్నారు. ఫంగిసైడ్స్ కలిపిన పండ్లు తింటే వాంతులు, విరేచనాలతో పాటు జీర్ణకోశ, కేన్సర్, నాడీ-రక్తప్రసరణ సమస్యలు, గుండె, కిడ్నీ వ్యాధులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు.

**కార్బైడ్ వినియోగం నేరం.**

కార్బైడ్ వినియోగానికి సంబంధించి కొన్ని రకాల చట్టపరమైన నిబంధనలు ఉన్నాయి. పండ్లను పండించేందుకు కార్బైడ్ గ్యాస్ వాడడం ఆహార భద్రత,ప్రమాణాల(అమ్మకాల నిషేధం, ఆంక్షలు) చట్టం-2011 ఉప నిబంధనలు 2, 3, 5 కింద నిషేధించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారాన్ని నిల్వ ఉంచినా, అమ్మినా, పంపిణీ చేసినా, దిగుమతి చేసినా నేరంగా పరిగణిస్తారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం 2006 నిబంధనలు ప్రకారం అలా చేసినవారికి జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా విధించే అవకాశం ఉంది.

**దాడులు నామమాత్రం జరుగుతున్నాయి.**

విచ్చలవిడిగా రసాయనాలతో మగ్గించిన పండ్లను విక్రయిస్తున్నా అధికారుల దాడులు అంతంత మాత్రమే. గతేడాది ఉట్నూర్‌లో పండ్లు మగ్గించే చాంబర్‌లో దాడులు చేశారు. కొన్ని పండ్ల నమూనాలు సేకరించి పంపాల్సిన సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం తప్పించుకోవడం లేదు.. పండ్లను మగ్గించడానికి కార్బైడ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. భారీగా పండ్ల వ్యాపారుల నుంచి కాసులు గుంజి తూ తూ మంత్రంగా కేసు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.. ఏడాదిలో ఒకటి, రెండుసార్లు మాత్రమే దాడులు నిర్వహించి, అధికారులు చేతులు దులుపు కుంటుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మామిడి పండ్లు ఇలా ముగింపు పై ఆందోళన**

ఆరోగ్యానికి అత్యంత ప్రమాదాన్ని కలిగించే కాల్షియం కార్బైడ్‌ను వ్యాపారులు వినియోగించి పండ్లను పక్వానికి తీసుకువస్తున్నారు. మామిడి కాయలను చెట్ల నుంచి దించిన తరువాత వాటిని లారీలో వేసుకుని తీసుకువచ్చే సమయంలో పండ్లుగా మారుస్తారు. ఆ కాయల మధ్యలో కాల్షియం కార్బైడ్‌ను పొట్లాల రూపంలో పెడతారు. అప్పుడు కాల్షియం కార్బైడ్ ఆర్సినిక్, పాస్ఫరస్‌ల జాడలు కలిగి నీటితో చర్య చెందినప్పుడు ఎసిటిలిన్ అనే గ్యాస్‌ను విడుదల చేస్తుంది. ఈ సమయంలో విడుదలయ్యే ఎసిటిలిన్ గ్యాస్ కాయ త్వరగా రంగుమారేలా చేయడంతోపాటు మెత్తగా అయ్యేలా చేస్తుంది. ఈ ఎసిటిలిన్ అనే గ్యాస్‌ను సాధారణంగా వెల్డింగ్‌కు వినియోగిస్తుంటారు. దీనిని ఆయా పండ్లలో వినియోగించడం వల్ల క్యాన్సర్ ప్రమాదకరమైన వ్యాధి బారినపడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాల్షియం కార్బైడ్‌తోపాటు ఈ మధ్యకాలంలో ఇథరాల్ అనే ఒకరకమైన పురుగుల మందును కూడా వినియోగిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

**కార్బైడ్‌తో మాగిస్తే ప్రమాదమే**

కార్బైడ్. ఇదే.. ఇప్పుడు భయాందోళనలు కలిగిస్తున్న రసాయనం. పేరుకి నిషేధించినా విచ్చలవిడిగా ఉపయోగిస్తూ ప్రమాదకర రోగాలకు కారణమౌతున్న రసాయనం ఇది. కార్బైడ్.. ఇది పండ్లను మగ్గేలా చేస్తుంది. దీనివల్ల ఎలాంటి జబ్బులొస్తాయి. ఏ పండ్లనూ వదలడం లేదు.. మామిడి నుంచి, పైనాపిల్ వరకు... ప్రతీ పండూ రసాయనాలతోనే మగ్గుతోంది. ఫ్లూట్ మార్కెట్లన్నీ కెమికల్స్‌తో నిండుతున్నాయి. విషరసాయనాలు లేని పండ్లు దొరకటం అసాధ్యంగా మారుతోంది.. అసలు పండ్లు తింటున్నామా? లేక జబ్బులు కొని తెచ్చుకుంటున్నామా అనే సందేహం వస్తుందంటే ప్రమాద తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

**మార్పు రావాలి..**

తెల్లనివన్నీ పాలుకాదు.. ఘాటువన్నీ మసాలా దినుసులు కాదు.. నూనెలన్నీ నమ్మకమైనవి కాదు.. మిలమిల మెరిసేవన్నీ పండ్లు కాదు. ఏం తినాలి? ఏం తాగాలి? ఈ కల్తీ రాజ్యంలో ఎలా బతకాలి? తిండి కలిగితే కండగలదోయ్... కండగలవాడే మనిషోయ్ అన్నాడు గురజాడ. జవసత్వాల్ని మింగేసి, ప్రమాదకరమైన రోగాల పాల్జేసే పదార్థాలు ప్రజారోగ్యానికి తీరని ప్రమాదం.. దీనిపై వినియోగదారుల్లో చైతన్యం రావాలి. ప్రభుత్వ తీరులో మార్పు రావాలి. కఠిన చర్యలు తీసుకోవాలి.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

కార్బైడ్ గురించి ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఎన్ని హెచ్చరికలు చేసినా కూడా, వ్యాపారులకక్కుర్తి ముందు ఉపయోగం లేకుండా పోతోంది. ఆరోగ్య శాఖ అధికారులు కూడా కార్బైడ్ వాడకాన్ని చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కాబట్టి కార్బైడ్ పండ్ల నుంచి దూరంగా ఉండాల్సిన బాధ్యత వినియోగదారులదే. ఇప్పుడు కార్బైడ్‌తో పండించని పండ్లు అంటూ ప్రత్యేకంగా కొన్ని దుకాణాలు వెలుస్తున్నాయి. నమ్మకం ఉంటే వాటిలో పండ్లను తీసుకోవచ్చు. లేదా పండ్లని కొనుగోలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.కార్బైడ్‌తో పండించిన పండ్లుచూడ్డానికి మరీ పచ్చగా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తాయి.చాలా సందర్భాల్లో పండ్లు ఒక చోట మగ్గి, మరో చోట పచ్చిగా ఉన్నట్టు రెండు రంగుల్లో ఉంటాయి.పైకి పండిపోయినట్లు ఉండి, లోపల పచ్చిగా ఉందంటే.... అది కచ్చితంగా కార్బైడ్ మహిమే.కార్బైడ్‌తో పండిన పండ్లు కృత్రిమంగా మగ్గి ఉంటాయి కాబట్టి, వాటిలోని తీపిశాతం చాలా తక్కువగా ఉంటుంది.అన్నింటికి మించి మామూలు పండ్లు మగ్గినప్పుడు వచ్చే ఆ సువాసన, కార్బైడ్ పండ్లలో కనిపించదు. అంటే రంగు, రుచి, వాసనల ద్వారా ఫలానా పండు కార్బైడ్‌తో మగ్గించారు అని తెలుసుకోవచ్చు.ఎంత జాగ్రత్తగా ఉన్నా కూడా ఒక్కోసారి మోసపోయే ప్రమాదం ఉంది. కనుక తినబోయే ముందు కాసేపు పండ్లను నీటి ధార కింద ఉంచితే, వాటిలోని విష రసాయనాలు చాలావరకూ కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. .

**ఇందుకు వాడుతున్నారు.**

మామిడి, అరటి, సపోటా వంటి పండ్లను చెట్టు మీద నుంచి కోసిన తరువాత కూడా మగ్గేందుకు కాస్త సమయం పడుతుంది. ఇది నిదానంగా జరిగే చర్య. పైగా వాటిని మగ్గపెట్టేందుకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలా కాకుండా కాస్త కాల్షియం కార్బైడ్‌ని కనుక వాటి మీద ప్రయోగిస్తే... అవి ఇట్టే పండిపోతాయి. లేదా కనీసం పండినట్టు కనిపిస్తాయి. ఇందులో వ్యాపారులకు మరో లాభం కూడా ఉంది! పచ్చిగా ఉండగానే కాయలని కోయడం, అవి గట్టిగా ఉన్నప్పుడే మార్కెట్‌కు తరలించడం వల్ల పండ్లు దెబ్బతినే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది.

**అరటి పండ్లలో..**

'రోజుకో అరటి పండు.. ఆరోగ్యం మెండు' అంటుంటారు. అయితే ఆ అరటిపండును సహజంగా కాకుండా కృత్రిమంగా పండిస్తున్నారు. ఉత్ప్రేరకాలు ఉపయోగించి పండించి విక్రయిస్తుండడంతో వినియోగదారులు వాటిని తిని అనారోగ్యం బారిన పడుతున్నారు. కాయలుగా ఉన్నవాటిని తీసుకువచ్చి రసాయనాలను రంగరించి పండిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మంగళగిరి, రేపల్లె ప్రాంతంలోని లంక గ్రామాల నుంచి అరటి పండ్లను దిగుమతి చేసుకుంటారు. అరటి పండ్లను సహజంగా మాగబెట్టే విధంగా అమలులో ఉంది. దీనిలో ఎథిలిన్ ఛాంబర్‌ను ఉపయోగిస్తారు. అరటి గెలల సంఖ్యను అనుసరించి తగిన ఉష్ణోగ్రతలో ఉంచుతారు. ఎథిలిన్ ఛాంబర్స్‌లోని గ్యాస్ కారణంగా అరటి పండ్లు తన సహజ స్థితిలోని రుచి, రంగును కోల్పోకుండా మగ్గుతాయి.

## 14న ముఖ్యమంత్రి పొన్నెకల్లు రాక

(మొదటి పేజీ తరువాయి)

అయ్యేవరకు నిరంతర విద్యుత్శక్తి సరఫరా ఉండేటట్టు ట్రాన్స్కో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పొన్నేకల్లు గ్రామంలో రాష్ట్ర స్థాయి డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటున్న దృష్ట్యా అధికారులందరు సమన్వయంతో, క్రమశిక్షణ తో కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ గ్రామంలో జరుగుతున్న ఈ కార్యక్రమం అరుదైన కార్యక్రమమన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పేదరికం లేకుండా రూపు మాపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చేపట్టిన పి4 మార్గదర్శి-బంగారు కుటుంబం కాన్సెప్ట్ తో కార్యక్రమం జరుగనున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను సజావుగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి తన వంతు సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి కార్యక్రమం ప్రశాంతంగా, చక్కగా నిర్వహించేదుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మురళి కృష్ణా, సిపిఓ శేషశ్రీ, డి ఆర్‌డిఏ, డ్వామా, మెప్మా పిడిలు విజయలక్ష్మి, శంకర్, డిపిఓ నాగసాయి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఈడి ఎస్‌సి కార్పొరేషన్ దుర్గాబాయి పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, గుంటూరు పశ్చిమ మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏపీ)ను సమర్థవంతంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఏసీ చేపట్టిన పలు ప్రాజెక్టుల వివరాలను, పైప్ లైన్ లో ఉన్న ప్రాజెక్టుల వివరాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వరదలు, తుఫాన్లు వంటి విపత్తుల సమయంలో ఏపీఎస్ఏసీ రియల్ టైం డేటాను ప్రభుత్వానికి అందించి కీలకపాత్ర పోషించాలని అన్నారు. విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుని జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. నాణ్యమైన, కచ్చితమైన జీఐఎస్ సమాచారాన్ని ఇస్రో, గూగుల్ వంటి సంస్థల నుంచి సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, ఐఎఫ్ఎస్ స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, సైంటిస్టులు ఏ.కన్నన్, జి.ప్రసాదరావు, శ్రీమతి వాణి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** బ్రాహ్మణపల్లి గ్రామం శ్రీనివాస నగర్ క్యాంపు లో ఆడిటర్ తాతా రమేష్ ఆధ్వర్యంలో మానవసేవే మాధవ సేవ నమ్మకంతో ఉన్నదాంట్లో కొంత ఖర్చు పెట్టి వేసవి నందు ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వున్నం నాగ మల్లికార్జున రావు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వున్నం నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకులు చింతల అజయ్ కుమార్ యాదవ్, దాసరి కోటేశ్వరరావు, పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి నాగరాజు ఎస్సీ సెల్ నాయకులు మైలా నరసింహారావు, తెంపల్లి నాగ శంకర్రావు, 202 బూత్ కన్వీనర్ నాగార్జున, శ్రీనివాస్ నగర్ క్యాంపు నాయకులు వడ్డింగుంట సురేష్ ఉప్పల మహేష్ (నాని), కాటూరి వెంకటేశ్వరరావు (బాబు), కాటూరి సోమయ్య(చిన్ని), వీరంక రాములు వడ్డింగుంట శ్రీనివాసరావు,పలగాని శివకృష్ణ, యడవల్లి నవీన్ కుమార్, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నులకపేటలో కోడి పందేల స్థావరంపై గురువారం సీఐ కళ్యాణ్ రాజు ఆధ్వర్యంలో ఎస్ ఐ ఖాజావలి తన సిబ్బంది తో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎనిమిది మంది పందెం రాయుళ్లు ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1500 నగదు, రెండు కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కళ్యాణ్ రాజు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి

- నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు.

**నరసరావుపే మేజర్ న్యూస్:**



సింగపూర్ స్కూలులో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడ్డ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు ఆకాంక్షించారు.దైవాను గ్రహం,ప్రజల ఆశీస్సు లతో మార్క్ శంకర్ క్షేమంగా త్వరలో ఇంటికి చేరతాడన్నారు. కుమారుడి ప్రమాద వార్త పై ఆందోళన చెందక ధైర్యంగా ఉండాలని ఆయన పవన్ ను కోరారు. కేంద్ర ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడి మార్కశంకర్కు, అగ్నిప్రమాదంలో గాయపడిన మిగిలిన పిల్లలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## నరసరావుపేట మున్సిపాల్టీలో 13 అక్రమ లేఅవుట్ల గుర్తింపు

## హద్దు రాళ్లు తొలగింపు.. రిజిస్ట్రేషన్ లు నిలుపుదల

**నరసరావుపేట మేజర్ న్యూస్:**



నరసరావుపేట మున్సిపాల్టీ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణ పరిధిలో మొత్తం 13 అక్రమ లేఅవుట్లను గుర్తించారు. సదరు వెంచర్ల నిర్వహకులకు మున్సిపాల్టీ నోటీసులు జారీ చేసింది. అయితే సంబంధిత లేఅవుట్లకు చెందిన వారు నోటీసులకు స్పందించ లేదు. దీంతో అధికారులు ప్రత్యక్ష చర్యలకు దిగారు. ఈ క్రమంలో మంగళవారం మున్సి'పల్ అధికారులు సత్తెనపల్లిరోడ్డులోని సాయినగర్ లోని లేఅవుట్ హద్దు రాళ్లను తొలగించారు. ఆయా లే అవుట్లలో రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. నిబంధనలకు విరుద్ధంగా పట్టణ పరిధిలో వెంచర్లు వెలిశాయి. ఈ వెంచర్లలో రిజిస్టేషన్ల నిలుపుదలతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు. రిజిస్టేషన్లు నిలుపుదల చేసిన వెంచర్ల వివరాలను రిజిస్ట్రార్ కార్యాలయం విడుదల చేసింది. సత్తెనపల్లి రోడ్డులోని సర్వే నెం బరు 63లో 5.60 ఎకరాలు, అదే రోడ్డులోని సర్వే నెంబరు 34లో 1.38 ఎకరాలు, ఎస్ఆర్కెటీ కాలనీ ప్రాంతంలోని 269లో 510 ఎకరాలు, 270, 275లోని 12.30 ఎకరాలు, 289లో 7.19 ఎకరాలు, కోటప్పకొండరోడ్డులోని 288, 290 సర్వే నెంబర్ ని 14.20 2, 303, 306 5 1252 2, 277 4.45 ఎకరాలు, వల్లప్ప చెరువు ప్రాంతంలోని 493, 494లో 5.25 ఎకరాలు, 495 లో 3.45 ఎకరాలు, 498/ బీ1లో 3 ఎకరాలు, గుంటూరు రోడ్డులోని 2/1లో 3 ఎకరాలు రిజిస్ట్రేషన్ నిలుపుదల చేసిన జా బితాలో ఉన్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ ద్వారా స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జస్వంత్ సూచించారు. అనధికారిక లే ఆవుట్లలో ప్లాట్లుకొని నష్టపోవద్దని తెలిపారు. ప్లాట్లను కొనుగోలు చేసే ముందు లేఅవుట్కు ఆప్రూవల్ ఉందో లేదు పరిశీలించుకోవాలన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ సీఎం సి ఓగా పద్మరాణి

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**



రాష్ట్ర పర్యాటక శాఖ సి.ఎం.సి. ఓ.గా ఎస్ పద్మారాణిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది . ఈమె విజయవాడ కేంద్రంగా తన విధులను నిర్వహిస్తారు. పద్మారాణి పల్నాడు జిల్లా నాదెండ్ల ఎంపీడీవో గా ఉంటూనే డిప్యూటేషన్ పై గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సమన్వయకర్తగా విధులు నిర్వహిస్తున్నారు. పద్మారాణిని పర్యాటక శాఖ సీఎం సి ఓ గా ప్రభుత్వం నియమించటంతో ఆమె డి పి ఆర్ సి బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. ఇక్కడ పనిచేసిన కాలంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఆమెను విధుల నుండి రిలీవ్ చేస్తూ సీఈఓ జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# నేడు ఎస్ఆర్ఎంలో 9వ రీసెర్చ్ డే

- ఉత్తమ పరిశోధకులకు ఆవార్డుల ప్రదానం
- ముఖ్య అతిథిగా బెర్హంపూర్ ఐసర్ డైరెక్టర్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ గంగులి

**మంగళగిరి మేజర్ న్యూస్:**




అమరావతి ఎస్ఆర్ఎం యూని వర్సిటీలో శుక్రవారం 9వ రీసెర్చ్ డే జరుగనుంది. ప్రొఫెసర్లు, విద్యార్థులు పరిశోధనా రంగంలో రాణించేందుకు అనువైన సహకారాన్ని అందించడం, ఉత్తమ పరిశోధకులను ప్రోత్సహించడం రీసెర్చ్ డే ప్రధాన ఉద్దేశం. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని యూనివర్సిటీ యాజమాన్యం నిర్వహిస్తోంది. శుక్రవారం జరిగే రీసెర్చ్ డే కార్యక్రమానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బెర్హంపూర్) డైరెక్టర్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ గంగూలి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశోధనాంశాలపై చర్చాకార్యక్రమం జరుగుతుంది. ఉత్తమ పరిశోధనా పత్రాలను సమర్పించిన విద్యార్థులు, పీహెచ్ స్కాలర్లకు మెడల్స్, సర్టిఫికెట్లను. ప్రధానం చేయనున్నారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని పరిశోధనా రంగంలో రాణించే ఐదుగురు ప్రొఫెసర్లకు ఉత్తమ పరిశోధనా పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారాల కింద ఒక్కొక్కరికీ రూ.50 వేల నగదు పారితోషికాలను ప్రదానం చేయనున్నారు. ఉత్తమ ప్రయోగాత్మక పరిశోధన, ఉత్తమ థియోరాటికల్, ఉత్తమ పారిశ్రామిక రంగ పరిశోధన, బెస్ట్ సోషల్ ఇంపాక్ట్ రీసెర్చ్ అవార్డులతో పాటు ఉత్తమ యువ పరిశోధక పురస్కారాలను అందజేయనున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్లతో పాటు డీన్ రీసెర్చ్ డాక్టర్ రంజిత్ రాపా తదితరులు రీసెర్చ్ డే లో పాల్గొంటున్నారు.

## శంకర్ విలాస్ బ్రిడ్జి కింద ఆర్ యూబీ వెంటనే నిర్మించాలి




**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరులోని శంకర్ విలాస్ పైవంతెన నిర్మాణానికి ముందుగానే ఆర్యూబీ ని ప్రభుత్వం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ లాడ్జి సెంటర్ నుంచి హిందూ కాలేజ్ జంక్షన్ వరకు జరిగిన చేయి చేయి కలుపుదాం బెటర్ శంకర విలాస్ బ్రిడ్జిని నిర్మిద్దాం అనే నినాదంతా మానవహార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 90 శాతం ట్రాఫి క్ అవసరాలు తీర్చే శంకర్ విలాస్ బ్రిడ్జి రాకపోకలు నిలిపివేస్తే పరిస్థితి ఎంత అయో మయంగా ఉంటుందో అధికారులు దీనికి ఖచ్చితమైన పరిష్కారం ముందుగా ఆర్ యు బి నిర్మించటమేనని ఒకవేళ శంకర్ విలాస్ బ్రిడ్జి రాకపోకలు నిలిపివేస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు ఎంతోమంది దూర ప్రాంతాల నుంచి వచ్చే వాళ్ళు ఉన్నారు. బస్సులో వచ్చే వాళ్ళు ఉన్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ఉండాలంటే, విద్యార్థులు కాలేజీలకు వెళ్లాలని కూడా ఇళ్లకు రావాలన్నా కూడా ఆర్యూబీ తప్పనిసరి అని పేర్కొన్నారు. మూడు వంతెనలు, కంకర గుంట ఆర్యూబీ ద్వారా ట్రాఫిక్ మళ్లించడం అసాధ్యమని వివరించారు. అత్యవసర సర్వీసులైన గవర్నమెంట్ ఆస్పత్రి, ఇతర ప్రైవేటు ఆస్పత్రులకు ఆర్యూబీ ద్వారా సులువుగా, సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్,జిల్లా సహాయ కార్యదర్శి యశ్వంత్, పవన్ జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్, భరత్ చంద్ర, సిటీ గర్ల్స్ కన్వీనర్ సౌమ్య, నగర ఉపాధ్యక్షులు షేక్ సుభాని, కమిటీ సభ్యులు భాను, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీలక సభ్యుల ఆత్మీయ సమావేశం




**వినుకొండ మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశానుసారం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సూచన మేరకు వినుకొండ నియోజకవర్గ క్రియాశీల సభ్యుల ఆత్మీయ సమావేశం పట్నంలోని జాషువా ప్రాంగణంలో 9వ తేదీ అనగా నిన్న సాయంత్రం ఐదు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముగ్గురు ఉపన్యాసికులు హాజరై క్రియాశీల సభ్యులు ఉద్దేశించి మాట్లాడారు ముఖ్యంగా పార్టీ జనసంఘ నుంచి ఆవిర్భవించి అది భారతీయ జనతా పార్టీగా ఎలా రూపాంతరం చెందింది నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ఈ దేశంలో జరిగిన మార్పుల గురించి ముఖ్యంగా ఈ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాలు అవినీతికి బంధు ప్రీతికి కుటుంబ పాలనకు పాల్పడి దేశాన్ని సర్వనాశనం చేసిందని వక్తలు అన్నారు 2047 కి స్వతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతుంది సందర్భంగా భారత దేశం వికసిద్భారత్ గా వెలుగుందాలని ప్రధాని నరేంద్ర మోడీ కష్టపడుతున్నారని అన్నారు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు వేలకోట్ల రూపాయలు సహాయం అందించిందని పోలవరం ప్రాజెక్ట్ అమరావతి లోని రాజధాని నిర్మాణానికికానివ్వండి కేంద్ర మొదటి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేసిందని అన్నారు ముఖ్యంగా రైతన్నలకు అనేక సంక్షేమ పథకాలు ఇచ్చారని అలాగే రైల్వే శాఖ అమృత భారత్ కింద కొన్ని రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేశారని అందులో మన వినుకొండ రైల్వే స్టేషన్ ఉండటం మనందరి అదృష్టం అని వక్తలు కొనియాడారు ఈ దేశంలో కొన్ని వేల కిలోమీటర్లు జాతీయ రహదారులుగా తీర్చిదిద్దడం జరిగింది ఇంకా ఈ రాష్ట్రానికి ఎయిమ్స్ ఐఐటి ఎన్ఐటి మంజూరు చేసిన ఘనత కూడా ప్రధాని నరేంద్ర మోడీ అని చెప్పి అన్నారు 2020లో వచ్చినటువంటి కరోనా వ్యాధిని పారదొలెందుకు వ్యాక్సిన్ ప్రజలను కాపాడితే దాన్ని కూడా కేంద్రం ఉన్న ప్రతిపక్ష నాయకులు ఇది బిజెపి వాక్సిన్ అని హేళన చేశారని వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమానికి వక్తలుగా రాష్ట్ర పార్టీ నుంచి ఏలూరు శశి కుమార్ , పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు మేడమ్ రమేష్ పల్నాడు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మరియు వినుకొండ మాచర్ల ఇంచార్జ్ మరియు బిజెపి నాయకులు జొన్నలగడ్డ బాబ్జి హాజరయ్యి ప్రసంగించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో నుంచి అధిక సంఖ్యలో క్రియాశీల సభ్యులు హాజరయ్యారు ఈ క్రియాశీల సభ్యుల సమావేశానికి సభ్యులతోపాటు మండల పార్టీ అధ్యక్షులు మండల నాయకులు మహిళ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఎస్ఆర్ఎంలో ఉచిత రక్తదాన శిబిరం

**మంగళగిరి మేజర్ న్యూస్:**

అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఉచిత రక్తదాన శిబిరం జరిగింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా, ఆసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయకు శిబిరాన్ని ప్రారంబించారు. గుంటూరు సర్వజన ఆసుపత్రి నుంచి విచ్చేసిన వైద్యులతో పాటు యూనివర్సిటీ డాక్టర్లు రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు. మొత్తం 404 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి సేకరించినట్లు యూనివర్సిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ అఫైర్స్ ఇన్ఛార్జి డైరెక్టర్ వడ్డి రమేష్, రేవతి బాలక్రిష్ణన్, గుంటూరు. జీజీహెచ్ వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ వంశీలు పాల్గొన్నారు. సేకరించిన రక్తాన్ని రోగుల అవసరాల కోసం గుంటూరు జి జి హెచ్ కు పంపుతున్నామని డాక్టర్ అభినయ్ తెలిపారు.

# వివిఐటి కళాశాల ఇకపై వివిఐటి విశ్వవిద్యాలయం

## - వివిఐటి విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్



**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

వివిఐటి కళాశాల, వివిఐటి విశ్వవిద్యాలయం (వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నో లాజికల్ యూనివర్శిటి)గా రూపాంతరం చెందిందని, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్నట్లుగా వివిఐటి విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రకటించారు. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" ప్రకటనకు తగ్గట్టు కేవలం రెండు నెలల వ్యవధిలో ప్రభుత్వం వివిఐటి అభ్యర్ధనను పరిశీలించి యూనివర్శిటి హెూదాను కల్పించినదని అందుకుగాను ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 సంవత్సరాలు క్రితం ఆప్టెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రారంభమైన విద్యాసంస్థలు యూనివర్శిటీ స్థాయికి ఎదగటం, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తులో భాగం కావడం సంతోషాన్ని అందించిందని పేర్కొన్నారు. గురువారం వివిఐటి విశ్వవిద్యాలయం ప్రాంగణములో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశములో ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సెక్రటరి సూర్యదేవర బదరి ప్రసాద్, జాయింట్ సెక్రటరి మామిళ్ళపల్లి శ్రీకృష్ణతో కలసి విశ్వవిద్యాలయం లోగో, బ్రోచర్లను విడుదల చేసారు. ఈవిద్యా సంవత్సరం నుండి విశ్వవిద్యాలయంలో అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ ను ప్రారంభించి మేనేజ్ మెంట్ స్టడీస్ (ఎమ్.బి.ఎ. బి.బి.ఎ)లను అందించనున్నట్లు వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని నినాదంతో వివిఐటి సంస్థలను ఏర్పాటుచేయటం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతో, విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందించడం మాలక్ష్యం అని ఆయన తెలిపారు. కళాశాల ఉన్నతిలో, ప్రణాళికలలో, కార్యక్రమాలలో విద్యార్థులు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భాగస్వామ్యంతో మెరుగైన ఫలితాలను సాధించామని అన్నారు. ప్రతిభగల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అందిస్తామన్న హామి ఇచ్చారు. అడ్మిషన్స్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వివిఐటి యూనివర్శిటీలో విద్యార్థులు ప్రవేశం పొందేందుకు ప్రవేశ పరీక్ష వ్రాయవలసి ఉంటుందని ఏప్రియల్ 24వ తారీఖున ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో ఫలితాల ప్రామాణికంగా ప్రవేశాలు, స్కాలరషిప్ అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమములో ప్రిన్సిపల్ డా. వై. మల్లిఖార్జునరెడ్డి. విభాగాదిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌లో పాల్గొన్న కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో జరిగిన మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నకు ముఖ్య అతిథిగా పురపాలక శాఖ మంత్రి నారాయణ హాజరైన సదస్సులో గురువారం నగర కమిషనర్ పాల్గొన్నారు. వర్క్ షాప్ లో మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా కమిషనర్లు పనిచేయాలని, పారిశుధ్యం, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గతేడాది



కంటే ఈసారి పన్నుల వసూళ్లు రూ.500 కోట్లు ఎక్కువగా చేసినందుకు అభినందనలు తెలుపుతున్నాని, పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకమని, పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు కట్టవద్దని, కనీస వసతుల కల్పనకు మున్సిపాలిటీల ఆదాయం ఖర్చు పెట్టాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న సీఎంకి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తామన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరమని, వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ పై దృష్టి పెట్టాలన్నారు.

# మున్సిపల్ పాఠశాలకు కస్టమ్స్,జీఎస్టీ కమిషనర్ నరసింహారెడ్డి వితరణ



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంపై సానుకూల ప్రభావం చూపించడానికి కస్టమ్స్, జీఎస్టీ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆ శాఖ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఉదయం గుజ్జనగుండ్ల లోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలకు కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ నరసింహారెడ్డి సందర్శించి, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించారు. పాఠశాల భవనానికి పెయింటింగ్ కు అయ్యే ఖర్చును నగదు రూపంలో అందచేసారు. పాఠశాలకు ఐరన్ బీరువా, స్టాఫ్ టేబుల్స్, ఇరవై కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ. .ప్రభుత్వ పాఠశాలలకు అన్నీ సౌకర్యాలను కల్పించటంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. విద్యతో పాటు మౌలిక సౌకర్యాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దటానికి సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్న కృషికి ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా భావించి, సహకారం అందించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ నిధుల ద్వారా కస్టమ్స్, జీఎస్టీ కమిషనరేట్లు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవటానికి తమ శాఖ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలోని సౌకర్యాలు పరిశీలించి భవిష్యత్ లో అండగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన కమిషనర్ నరసింహారెడ్డి ని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. తొలుత కమిషనర్ విద్యార్థులతో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు కమిషనర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు అధ్యాపకులు ఎం.భాస్కరరావు, కె.సుధారాణి జీఎస్టీ అధికారులు చీదేళ్ళ ఈశ్వరరావు, వరకుమార్, సాధిక్ ఆలీ, పూర్ణ సాయి, కాకర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రన్ని సందర్శించిన స్వచాంధ్ర ఈడీ



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలం నందిగామ లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీ.అర్జునరావు గురువారం సందర్శించారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ఆశయ సాధన లో భాగంగా రాష్ట్రంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పూర్తి స్థాయి లో పని చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల లోని అధికారులు, క్లాప్ మిత్రలు, పారిశుధ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.ప్రజలు కూడా ఇంటి వద్దనే తడి చెత్త , పొడి చెత్త ను వేరు చేసి క్లాప్ మిత్రా లకు ఇవ్వాలని, పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని కోరారు.నందిగామ క్లాప్ మిత్రలతో పారిశుధ్యం అంశం పై ప్రత్యేక భేటీ నిర్వహించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ పై పలు సూచనలు చేశారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వేరు చేయడం, వర్మీ కంపోస్ట్ తయారీ విధానం లపై వారికి అవగాహన కల్పించారు.గ్రామం లోని 7 అంగన్వాడీ పాఠశాలల టీచర్ లతో సమావేశమయ్యారు. వీరు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం సత్తెనపల్లి ,రాజుపాలెం, నకరికల్లు , అచ్చంపేట, అమరావతి , క్రోసూరు,బెల్లంకొండ లకు చెందిన స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ లతో ఈ డీ సమావేశమయ్యారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లక్ష్యాల చేరిక కు వీరు చేస్తున్న పనులు గురించి ఆరా తీశారు. గ్రామాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణం, నిర్వహణ అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల టీడీపీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వర రావు,నందిగామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి విజయ్ కుమార్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, నందిగామ టీడీపీ అధ్యక్షులు తాతినేని సాంబ శివ రావు, ఐటీసీ రిసోర్స్ పర్సన్ బొల్లయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ, ఏ పీ ఎం, ఈ ఓ పీ ఆర్ ఆర్ డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏక మొత్తంగా చెల్లించే ఆస్తి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ

# నెలాఖరు వరకు గడువు పొడిగింపు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థకు ఆస్తి, ఖాళీ స్థల పన్నుల బకాయిలు ఈ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ గురువారం జిఓ.ఎంఎస్ నం.66 ని జారీ చేసిందని, గుంటూరు నగరంలోని పన్ను బకాయి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని గత మార్చి నెలలో కల్పించిందని, తిరిగి ఈ నెల (ఏప్రిల్)ల్లో కూడా నెలాఖరు వరకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కావున ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని నగర పరిధిలోని పన్ను బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లిస్తే పన్నులో 5 శాతం రాయితీ ఆస్తి పన్నుదారులు 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ లభిస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో 8, సర్కిల్ కార్యాలయంలో 6 ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్, మహిళలకు మెయిన్ ఆఫీస్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశాన్నారు. ఈ కౌంటర్లు సెలవు రోజుల్లోనూ ప్రతి రోజు ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు.

# దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

## ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్ లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు,



డీ అడిక్షన్ ఓపీ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారితో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేష్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల**

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేష్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించడం జరిగింది.

**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి**

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యికోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్క్ లు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేష్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

## 'మాజీ సీఎం జగన్ ను విమర్శించే అర్హత లేదు'

- ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలుపై వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు పున్నారెడ్డి ఫైర్

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**



'గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు పదవులు అనుభవించి..ఎన్నికల సమయంలో పార్టీ ఫిరాయించి నేడు మా నాయకుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై విష ప్రచారం చేయడం సిగ్గుచేటని' పల్నాడు జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన ఎంపీపై ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్లలో కూడా తమరు వైసీపీ ఎంపీ ఉంటూనే టీడీపీ నేతలకు పనులు చక్కబెట్టారని విమర్శించారు. అలాంటి మీరు కూడా నేడు జగన్ పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక ఎంపీగా ప్రజలకు మేలు చేయాలని అనుకుంటే, నరసరావుపేట అసెంబ్లీ పరిధిలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కేంద్రం వద్ద నిధులు కోసం ప్రయత్నం చేయండి. అంతేకానీ, మా నాయకుడి గురించి విమర్శించే అర్హత మీకు లేదని స్పష్టం చేశారు.

**మిర్చి రైతుల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడావా..**

ఈ ఏడాది మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల సమస్యలపై పార్లమెంటులో ఒక్కసారైనా మాట్లాడారాని ఎంపీని పున్నారెడ్డి సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వం క్వింటా మిర్చి ధర రూ.21వేలు కేటాయిస్తే..కూటమి ప్రభుత్వం రూ.11780 చేయడంలోనే మీ చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా వైసీపీ హయాంలోనే రొంపిచర్ల మార్కెట్ యార్డు నందు కేంద్రీయ విద్యాలయం కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించి, రూ.33లక్షలతో గ్రావెల్ పోసి చదును చేయడం జరిగింది. ఇప్పుడు మరొక ప్రాంతంలో పెట్టాలని చూస్తున్నారు. దీనిపై ఏనాడైనా స్పందించారా మీరు అంటూ ఎంపీని నిలదీశారు. ఒక ఎంపీగా నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## జాతీయ తోబుట్టువుల దినోత్సవ వేడుకలు




**నూజెండ్ల మేజర్ న్యూస్ :-**

మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో గురువారం జాతీయ తోబుట్టువుల దినోత్సవ వేడుక నిర్వహించారు. స్వీట్స్ పంచుకొని తోబుట్టువుల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. హెచ్ఎం నాగేశ్వరరావు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10 న తోబుట్టువుల దినోత్సవం జరుపుకుంటామని,తోబుట్టువులు ఐక్యంగా ఉన్నప్పుడు సమాజంలో ఆ కుటుంబానికి ఉండే విలువ చాలా గొప్పది అన్నారు. తోబుట్టువులు కలిగి ఉన్న విద్యార్థులు ఒకరితో ఒకరు సంభాషించుకోవడం వల్ల బలమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు తరచుగా ఒకరితో ఒకరికి వచ్చే విభేదాలను పరిష్కరించుకోవడం వల్ల సంఘర్షణ పరిష్కార నైపుణ్యాలను కలిగి ఉంటారని అన్నారు. అవి వారి జీవితాల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పెరిగే క్రమంలో ఎన్ని విభేదాలు వచ్చినా చివరి వరకు ప్రేమ, ఆప్యాయతలను పంచుకుంటూ కలిసిమెలిసి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చివరిగా అందరికీ తోబుట్టువుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ గురుకులం లో విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు.



నూజండ్ల మేజర్ న్యూస్:- మండలం లోని ఉప్పలపాడు లోని డా.బీ.ఆర్.అంబేడ్కర్ గురుకులం లో 2025-2026 విద్యా సంవత్సరం 5 వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ - 13వ తేదీ అనగా ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపాల్ రమణమ్మ తెలిపారు. ఏప్రిల్ -13 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5 వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్స్ మరియు ఆధార్ కార్డు తో పరీక్షకు హాజరు కాగలరని సూచించారు.

## మొరాయించిన ఆర్టీసీ టికెట్ మిషన్స్

**వినుకొండ మేజర్ న్యూస్**



ఆర్ టి సి టీమ్ మిషన్స్ టిక్కెట్స్ జారీ మిషన్ను సర్వర్లు పని చేయకపోవడంతో వినుకొండ డిపోలో ఉదయం నుండి నిలిచిన బస్సు సర్వీసులు రన్నింగ్ బస్సుల్లో సహితం సాంకేతిక సమస్య తో పని చేయని ఫోన్ పే సర్వీసులు.

## సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన కన్నా

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణం లోని మాజీ కౌన్సిలర్ బలిజెపల్లి సురేష్ కుమార్తె మరణవార్త తెలుసుకొని, వారి స్వగృహానికి వెళ్లి, వాళ్ళ కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, కన్నా లక్ష్మి నారాయణ పరామర్శించారు. వాళ్ల కుటుంబాన్ని ఓదార్చరు. వారికి అన్ని విధాలుగా సహాయంగా ఉంటానాని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బూత్ స్థాయి అధికారుల శిక్షణలో పాల్గొన్న ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి

సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలంలోని దూళ్ళిపాళ్ళ గ్రామం లయోలా కాలేజ్ బూత్ స్థాయి అధికారులు శిక్షణా తరగతులలో కార్యక్రమంలో ఆర్డీవో ఓటర్ల నమోదు అదికారి .రమాణాకాంత్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు వారి విదులు తుచ తప్పకుండా నిర్వహించాలని, ఒటర్ల జాబితా పక్కాగా తయారు చేసినట్లయితే 90% సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి ప్రతి ఒక్క బి ఎల్ ఓ తప్పులు లేని ఒటర్ల జాబితా తయారు చేయుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయవలెనని తెలిపారు. సదరు శిక్షణా తరగతులకు నియోజకవర్గంలోని సహయ ఓటర్ల నమోదు అదికారులు, బూత్ స్థాయి అదికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు జిల్లా స్థాయి జిల్లా స్థాయి సెమినార్

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కంప్యూటరైజేషన్ అనేది ఒక సాంకేతిక మార్పు మాత్రమే కాదని, అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన పురోగతి అని శ్రీ సూరజ్ గనోరే ధనుంజయ్ పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సహకార బ్యాంకు లో నరసరావుపేట గురువారం పి ఏ సి స్ లలో కంప్యూటీకరణ అనే అంశం పై పి ఏ సి స్ సీఈఓ లకు, బాంక్ మేనేజర్లు, సూపెర్వైసోర్స్, మరియు డిపార్ట్మెంట్ ఆడిటర్ లకు జరిగిన జిల్లా స్థాయి సెమినార్ లో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. మన దేశంలో గ్రామీణ రైతుల ఆర్థిక జీవన విధానానికి బలమైన మద్దతుగా నిలుస్తున్నవి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అని, ఇవి రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు, తదితర సదుపాయాలు అందించే విధంగా పనిచేస్తున్నాయి అని అన్నారు.కంప్యూటరైజేషన్ వల్ల ప్రతి లావాదేవీ డిజిటల్ రికార్డ్గా ఉండటంతో అవినీతి అవకాశాలు తగ్గుతాయి అని పేర్కొన్నారు. రుణాల మంజూరు, తిరిగి చెల్లింపు, విత్తనాల పంపిణీ వంటి సేవలు త్వరగా పూర్తవుతాయని, రైతుల వివరాలు, ఖాతాల సమాచారం, నిధుల వినియోగం వంటి విషయాలు ఒకే క్లిక్‌తో తెలుసుకోవచ్చు అని అన్నారు వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి ఇదొక ముఖ్యమైన దశ అని,భారత ప్రభుత్వం సహకార రంగ అభివృద్ధికి రూ. 2,516 కోట్ల నిధులు కేటాయించి, 63,000 పి ఏ సి స్ లను కంప్యూటరైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద మన పి ఏ సి స్ లకు ఆధునిక సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ సమకూర్చడం జరిగిందని తెలిపారుఈ సందర్భం గా సిబ్బంది కి కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం,నెట్‌వర్కింగ్ ద్వారా రాష్ట్ర మరియు జాతీయ బ్యాంకులతో అనుసంధానం కల్పించడం జరుగుతాయని పేర్కొన్నారు. కంప్యూటకరణ వల్లరైతులకు తక్కువ సమయంలో



సేవలు అందుబాటులోకి రావడం,సిబ్బంది విధుల నిర్వహణలో సమర్థత పెరగడం, అన్ని పి ఏ సి స్ లను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సమగ్ర డేటా లభ్యత పెరుగుతుందని జేసీ చెప్పారు. అయితే కంప్యూటకరణ లో వచ్చేసమస్యలు, సవాళ్లు ముఖ్యం గా సిబ్బంది వద్ద సాంకేతిక పరిజ్ఞాన లోపం, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి సమస్య లను అధిగమించాల్సి ఉందని చెప్పారు.రాష్ట్రం లొ పల్నాడు జిల్లాలో అన్ని పి ఏ సి స్ లు కంప్యూటరైజేషన్ పూర్తి చేసిన సందర్భంగా పి ఏ సి స్ సీఈఓ లను, బ్యాంక్ సిబ్బంది ని, డిపార్ట్మెంట్ ఆడిటర్ లను అభినందించారు కంప్యూటకరణ అనేది ఖర్చు కాదు అది ఒక పెట్టుబడి అని ఇది మన రైతన్నల బాగోగుల కోసం, గ్రామీణ అభివృద్ధి కోసం, ఒక సుస్థిర వ్యవసాయ వ్యవస్థ కోసం వేసే దారిని సుళువుగా చేస్తుంది అని జిల్లా సహకార అధికారి ఎం వెంకటరమణ అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే, ప్రతి పి ఏ సి స్ ఒక డిజిటల్ మోడల్‌గా మారుతుందని, మన లక్ష్యం డిజిటల్ ఇండియా"ను డిజిటల్ గ్రామీణ భారత్"గా విస్తరించాలని చెప్పారు.

# సత్తెనపల్లిలో మిర్చి వ్యాపారిపై కేసు నమోదు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలంలోని లక్కరాజు గార్లపాడు కు చెందిన రైతు సురేష్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మిర్చి వ్యాపారి తిరుమలరావు పై కేసు నమోదు చేసినట్లు సత్తనపల్లి రూరల్ సీఐ ఎం సుబ్బారావు తెలిపారు. గ్రామంలో 13 మంది రైతులకు చెందిన 381 క్వింటాలు మిర్చి వ్యాపారి కొనుగోలు చేశాడు. మిర్చి కొనుగోలు చేసిన వ్యాపారి రైతులకు కనిపించకుండా తిరుగుతున్నాడని ఆరోపణలు వచ్చాయి. లావాదేవీల విషయమై విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## బెల్ట్ షాప్ బార్ షాప్ గా మారిందంటూ

# ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

దుగ్గిరాల , మేజర్ న్యూస్ .బెల్ట్ షాపులకు బడి లేదు గుడి లేదన్నట్లుగా బెల్ట్ షాపు నే బార్ షాపు గా మార్చేశారంటూ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ..మండల పరిధిలోనీ.పలు గ్రామాలలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.. దుకాణాలు కిల్లి షాపుల్లో సైతం మద్యం ఏరులై పారుతుంద0 అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు . ఆటోల్లోనూ టూ వీలర్స్ పైన మద్యం ను తరలిస్తూ 20 నుండి 30, 40 రూపాయలు అమ్మకాలు కొనసాగిస్తూ జేబులు. నింపుకుంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోరు విశేషం. పండగ లేదు, డ్రైడే లేదు ఎనీ టైం మద్యం అందుబాటులో ఉండటంతో అమ్మకాలు. జోరుగా కొనసాగుతున్నాయం.టూ ప్రజలు గగ్గోలు పెడుతు. న్నారు. పేరుగలపూడి గ్రామంలో గుడి ప్రక్కనే బెల్ట్ షాపును బార్ షాప్ గా తీర్చిదిద్దడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .అసలే చిన్న గ్రామంలో సందుకొకరు గొందికొకరు అన్నట్లుగా విచ్చలవిడిగా అమ్మకాలు చేయడంతో పాటు గుడి ప్రక్కనే ఉన్న బెల్ట్ షాపును బార్ షాపుగా మార్చివేసి మద్యం త్రాగేందుకు అనుకూలం గా మార్చడంతో ప్రజలు క క్క లేక మింగలేక లోలోన ఆవేదన చెందుతు. న్నారు. గుడికి వెళ్లేందుకే మహిళలు, భక్తులు, ప్రజలు భయభ్రాంతులకు వ్యక్తం చేస్తున్నారు .ఏ నిమిషాన ఏం జరుగుతుందో అన్నట్టు మద్యం ప్రియులతో బహు ఇక్కట్లు తప్పవంటూ ప్రజలు లబోదివో అంటున్నారు .పేరుగలపూడి గ్రామం లోని రామాలయం దగ్గరే వెలిసిన బెల్ట్ షాపు పై ఎక్సైజ్ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో బారుగా మార్చివేసి మద్యంతో పాటు చికెన్ ముక్కలు, చికెన్ పకోడీలు అన్ని అందజేయడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం ఊపందుకోవడంతో ఆ ప్రాంతం మద్యంప్రియల్తో కిక్కిరిసిపోతుంది .అటుగా ప్రజలు వెళ్లేందుకు భయభ్రాంతులకు వ్యక్తం చేస్తున్నారు .. గ్రామంలో బెల్ట్ షాపులకి మద్యం విక్రయాలకి గ్రామం లోని పార్టీ కార్యకర్తలు నాయకుల అండ దండలు పుష్కలంగా ఉన్నాయని వదంతులతో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా గ్రామంలో వెలవ.డ టమే కాక మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడకపోవ. డం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మద్యంఅమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయ. నే విషయం ఎక్సైజ్ అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ మంగళగిరి నియోజకవర్గం. లోని. దుగ్గిరాల మండల గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు దృష్టి పెట్టకపోవడాన్ని ప్రజలు తీవ్రంగావిమర్శిస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపుల్ని ,గ్రామంలో విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్న మద్యం బడా బాబులను కొనసాగిస్తున్న మద్యం బాబుల. పైన బెల్ట్ షాపుల. పై న దృష్టి పెట్టాలని గ్రామ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు..

## హెచ్ డి ఎస్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే

**సేవే ప్రధానం హెచ్ డి ఎస్ ప్రమాణ స్వీకార సమావేశంలో ఎమ్మెల్యే డా" చదలవాడ**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాల లోని వైద్యులు సిబ్బంది సేవే ప్రధానంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం కోరారు హెచ్ డి ఎస్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సమావేశంలో ఎమ్మెల్యే డా" చదలవాడ అరవింద బాబు ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో 200 పడకలతో నియోనేటాలజీ జనరల్ సర్జరీ జనరల్ మెడిసిన్, ఆర్థో తదితర అన్ని విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు వైద్యశాలలో నర్సింగ్ స్టాఫ్ సమస్యగా ఉందని ఆయన ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో నరసరావుపేట ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలను మెడికల్ కళాశాల గా తీర్చిదిద్దవలసిన అవసరం ఉందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెచ్ డి ఎస్ చైర్మన్ డా"ల క్కి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి డా" కంకణపాటి భారతి మల్లికార్జున రావు సుబ్బమ్మ,ప్రసాద్ లను అభినందించారు వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో పేరెన్నిటికన్నా ప్రభుత్వ వైద్యశాలల్లో నరసరావుపేట మెరుగైన స్థానంలో చరిత్ర సృష్టించింది అన్నారు తాను కరోనా టైంలో ఈ ప్రభుత్వ ఆసుపత్రి చేసిన సేవలను ప్రత్యక్షంగా చూశానని ఎవరు చేయలే ని సేవలను ఈ ప్రభుత్వ వైద్యశాల కరోనా టైం లో అందించిందని తెలిపారు ఈ సందర్భంగా ఆయన హెచ్ డి ఎస్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా"బి వి రంగారావు ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డా"ఎన్ సురేష్ కుమార్ ఆర్ ఎం ఓ లు డా"ఏడుకొండలు దయానిధి డా"మంత్రుల నాయక్ డా"ప్రసూన డా"అలేఖ్య డా"కౌముది డా"రామేశ్వరి డా"నజియా డా"హేమ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీని కలిసిన ఎమ్మెల్యే జూలకంటి..!

**లి తోట చంద్రయ్య హత్య కేసులో దర్యాప్తు వేగవంతం చేయాలని వినతి.**
**లి డీఎస్పీతో భేటీలో ఎమ్మెల్యే జూలకంటి.**

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

మాచర్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న తోట చంద్రయ్య సిఐడి దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి నిందితులకు శిక్షపడేలా చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన డిసెంబర్ 16న జరిగిన గొడవలకు సంబంధించి మరియు ఎన్నికల సమయంలో రెంటాల, పాల్వాయి గేటు, కండ్లగుంట, కేపీ గూడెం, కారంపూడిలో జరిగిన అల్లర్లలో పాల్గొన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరడం జరిగింది.

# చిరువ్యాపారులకు టీఫిన్ బండ్లు పంపిణీ.



మంగళగిరి మేజర్ న్యూస్: రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన అబ్దుల్ జానీ, నల్లమోతుల మాధవి, మంగళగిరి పట్టణానికి చెందిన చింతలపూడి దుర్గ, తాడేపల్లి పట్టణానికి చెందిన షేక్ సాహిల్‌కు గురువారం టీఫిన్ బండ్లు పంపిణీ చేశారు. అద్దె బళ్ళు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని తమకు బండ్లు అందజేయాలని చిరువ్యాపారులు మంత్రి నారా లోకేష్ని కోరగా స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా టీఫిన్ బండ్లు అందజేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగుజీవులకు మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో వివిధ రకాల విలువైన బండ్లను తయారు చేయించి అందిస్తున్నారని పేర్కొన్నారు. యకులు బిట్రా దుర్గారావు, గోవాడ రవి, తోట శ్రీనుబాబు, కొల్లి వెంకట్రావు, బత్తుల నాగరాజు, తోట సాంబయ్య, రుద్రు శ్రీనివాసరావు, చిలకలపూడి శేషగిరి, జాన్ బాబు, కొత్త శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : మాచర్లలోని పాతూరు లో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరుణాల కొద్ది రోజుల్లో జరగబోతున్నందున పల్నాడు జిల్లా స్వామి కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆలయ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ఈఓ పూర్ణచంద్రరావును రథోత్సవం గురించిఅడిగి తెలుసుకున్నారు రథం వెళ్లే మార్గాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగాఆలయ కమిటీ , పూజారులు జిల్లా కలెక్టర్ ను, ఎస్పీని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భూ సమస్యల పరిష్కారంలో సర్వే శాఖ కీలకం

### ఇన్‌చార్జి కలెక్టర్ వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్** : సమస్యల పరిష్కారంలో సర్వే శాఖ ప్రముఖ పాత్ర వహిస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ అన్నారు. గురువారం స్థానిక గుంటూరు ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే ఉద్యోగుల యూనియన్ బిల్డింగ్ నందు జరిగిన జాతీయ సర్వే దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, ఏడి సర్వే పవన్ కుమార్ పాల్గొన్నారు. జాతీయ సర్వే దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్త దాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్త దాన శిబిరంలో గ్రామ, మండల సర్వేయర్లతో పాటు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, ఆర్‌డిఓ శ్రీనివాస రావు రక్త దానం చేశారు. మొత్తం 53 మంది ఉద్యోగులు ఈ రోజు రక్త దానం శిబిరంలో అందించిన రక్తాన్ని తల సెమియా వ్యాధి గ్రస్తులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ మాట్లాడుతూ ప్రజలకు భూమి అనేది ఒక ఎమోషనల్ అంశం అన్నారు. భూ పరిపాలనకు సంబంధించి భూ సమస్యల పరిష్కారంలో సర్వే శాఖ ప్రముఖ పాత్ర వహిస్తుందని కొనియాడారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 10వ తేదీన జాతీయ సర్వే దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. సర్వే అనే వ్యవస్థకు ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకునేందుకు ఈ రోజు సర్వే శాఖ వారు సర్వే దినోత్సవ వేడుకలు జరుపుకోవటం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా గత ఏడాది బాగా పని చేసిన సర్వేయర్లకు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ సర్వేయర్లకు ప్రశంస పత్రాలు అందించారు. ఎంతో ఉత్సాహంతో సర్వే శాఖ వారు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సేకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధి గ్రస్తులకు అందించడం ఎంతో ముదావహం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రిసర్వే ను చక్కగా చేస్తున్నారని ప్రశంసించారు. రీ సర్వేలో చురుకుగా పాల్గొంటున్న సర్వేయర్లను అభినందిస్తు రాబోవు కాలంలో కూడా భూ సర్వే పనులు చక్కగా చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం ఎంతో అభినందనిచ్చదగ్గ అంశం అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారంలో సర్వే శాఖ సిబ్బంది మరింత చురుక్కుగా సేవలు అందించాలని కోరారు.

## గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి

### పొన్నూరు సిడిపిఓ వెంకటరమణ వెల్లడి





**చేబ్రోలు, మేజర్ న్యూస్** : గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని చేబ్రోలు సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ సూచించారు.. చేబ్రోలు లోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ నెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఈ పక్క ఉత్సవాలు జరుగుతున్నాయి సందర్భంగా పొన్నూరు సిడిపి వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఆమె మాట్లాడుతూ గర్భిణులు ప్రతిరోజూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని, అలా అయితేనే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారన్నారు. స్థానికంగా దొరికే మునగ ఆకు కూడా ఆరోగ్యానికి మంచిదేనని, రక్తహీనత కూడా రాదన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్ట్‌ఫైడ్ రైస్‌ను సద్వినియోగం చేసుకోవాలని, కుక్కర్‌లో అన్నం వండుకుని, తినాలన్నారు. గంజి కూడా పారవేయకుండా తాగాలన్నారు. వీటితో పాటు రాగిపిండి, అటుకలు, ఖర్జూరం, వేరుశనగ చెక్కీలు తినాలన్నారు. జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా , శిశు సంక్షేమ ఆరు నెలలు నిండిన ప్రతీ బిడ్డకు అదనపు పౌష్టికాహారాన్ని ద్రవ రూపంలో గానీ, గుజ్జు రూపంలో గానీ ఇవ్వాలన్నారు. సిడిపిఓ ఎస్ వెంకటరమణ, సూపర్వైజర్ యు పద్మజ, చేబ్రోలు అన్న పూర్ణ సత్రంలో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వేయి రోజుల్లో పిల్లల ఎదుగుదలను గుర్తించాలని సూచించారు. 1000 డేస్ స్కేల్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం కూడా తినాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారం లేకపోయినా అహంకారం ప్రదర్శిస్తున్న వైకాపా నేతలు : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



**గుంటూరు, మేజర్ న్యూస్** : చేసిన దుర్మార్గాలకు, అరాచకాలకు ప్రజలు అధికారాన్ని తొలగించి ఇంట్లో కూర్చోబెట్టిన వైసీపీ నాయకులకు అహంకారం మాత్రం తగ్గలేదు. ఇందుకు నిదర్శనమే మాజీ ఎంపీ గోరంట్ల మాధవ వ్యవహారం... పోలీసుల సమాచారం లేనిదే మాధవ్ సంఘటన స్థలానికి ఏ విధంగా చేరుకున్నాడు పోలీసులలో ఉన్న వైసీపీ సానుభూతిపరుల సమాచారంతోనే మాధవ్ కిరణ్ వెహికల్ ని ఫాలో అవుతూ వచ్చి పోలీసుల సమక్షంలో దాడి చేశాడు యూట్యూబర్ చేబ్రోలు కిరణ్ వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కూటమి ప్రభుత్వమే స్పందించి చట్టపరంగా కిరణ్ ను శిక్షించేందుకు అరెస్టు చేసి చిత్తశుద్ధి నిరూపించుకుంది. కానీ పోలీస్ కస్టడీలో కిరణ్ పై దాడికి పూనుకోవటానికి గోరంట్ల మాధవ్ చేసిన దుస్సాహసం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ. చేబ్రోలు కిరణ్ ను అరెస్టు చేసిన తదనంతరం కిరణ్ తరలించే మార్గాలు ప్రాంతాలు గోరంట్ల మాధవకు ఎలా తెలిసాయని ముందస్తు పథకం ప్రకారమే గోరంట్ల మాధవ్ కస్టడీలో ఉన్న కిరణ్ పై దాడికి పాల్పడ్డాడు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి కిరణ్ ను తరలిస్తున్న మార్గాలను వైసీపీ నాయకులకు తెలియజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లేదంటే పోలీస్ కస్టడీలో కిరణ్ పై జరిగిన దాడి పోలీసుల వైఫల్యమే. అని చెప్పారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి - సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు - సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి - సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి - దాచేపల్లి రిపోర్టర్ - సెల్ : 9963343327
శేషగిరి రాజు - మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 8341408201
వై.ఏసుబాబు - గురజాల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు - సత్తెనపల్లి రిపోర్టర్ - సెల్ : 9866246951
చెవుల రంగారావు - మెడికల్ రిపోర్టర్, గుంటూరు - సెల్ : 9490544635
యం.కృష్ణ - మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9393309149
వి.రవికుమార్ - తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 99083 38200
డి. చైతన్య - వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ - చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9949335147
జి.ఏలియా - ముప్పాళ్ళ రిపోర్టర్ - సెల్ : 9392231959
బి.సాంబశివరావు - రాజుపాలెం రిపోర్టర్ - సెల్ : 9949382676
రమేష్ - దుగ్గిరాల రిపోర్టర్ - సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు - పెదకాకాని రిపోర్టర్ - సెల్ : 9948175840
కె.నాగరాజు - రిపోర్టర్, గుంటూరు - సెల్ : 7799881000
డి.రమేష్ - ఈపూరు రిపోర్టర్ - సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ - నూజెండ్ల రిపోర్టర్ - సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ - శావల్యాపురం రిపోర్టర్ - సెల్ : 7989434737
అక్కిరెడ్డి - నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ - సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ - రెంటచింతల రిపోర్టర్ - సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి - బొల్లాపల్లి రిపోర్టర్ - సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు - దుర్గి రిపోర్టర్ - సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ - వెల్దుర్తి రిపోర్టర్ - సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 9440822538
షేక్ నాగూర్ - నకరికల్లు రిపోర్టర్ - సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు - మాచవరం రిపోర్టర్ - సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ - గుంటూరు సిటీ రిపోర్టర్ - సెల్ : 8125309319
పి.ఆనంద్ - వినుకొండ రూరల్ రిపోర్టర్ - సెల్ : 8125125239
జి.బాలాజీ - తాడికొండ రిపోర్టర్ - సెల్ : 9603424824
రమేష్ - నరసరావుపేట రూరల్ రిపోర్టర్ - సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.